## 6వ వర్ధంతి సందర్భంగా హరికృష్ణకు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మాజీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సినీ నటుడు, చైతన్య రథసారధి, ఆత్మీయుడు, స్వర్గీయ నందమూరి హరికృష్ణ 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నివాళులు అర్పించారు. ఆమెతోపాటు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో మురికి కాలువలను శుభ్రం చేయించిన జడ్పీటిసి

అగళి, ఆగస్టు 29 ప్రభాతవార్త



మురికి కాలువలను శుభ్రం చేయిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో మురికి కాలువల్లో మురికి పేరుకుపోయింది. దానిని ఎంతకీ శుభ్రం చేయించకపోవడంతో కాలనీ వాసులు మురికి కాలువలో పేరుకుపోవడం వల్ల దుర్గంధాన్ని వెదజల్లుతున్న కారణంగా ఇబ్బందులు పడ్డారు. మురికి కాలువల్లో దోమలు, ఈగలు అధికమై వాటి భారిన పడి ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న జడ్పీటిసి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు తన సొంత ఖర్చులతో ఎస్సీ కాలనీలో జెసిబిపెట్టి మురికి కాలువలను శుభ్రం చేయించారు. ఇందుకుగాను కాలనీ వాసులు జడ్పీటిసికి కృతజ్ఞతలు తెలిపారు.

## జింకను వండుకు తిన్న ఘనులు..

**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**- విచారణ పేరుతో కప్పిపుచ్చే ప్రయత్నంలో అటవీ శాఖ ఉద్యోగులు..**

**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వన్య ప్రేమికులు ..**

ధర్మవరం, ఆగస్టు 29 ప్రభాతవార్త



బందించిన జింక

మండలంలోని నాగలూరు గ్రామ సమీపంలో ఉన్న ధర్మవరం పట్టణానికి చెందిన ఓ ప్రముఖుడితోటలో పని చేస్తున్న వ్యక్తి అడవిలో తిరుగుతున్న జింకను పట్టి ఓ వ్యవసాయ షెడ్డులో బందించి కోసి వండుకుతిన్న ఘటన ఆ లస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన తెలిసిన గ్రామస్తులు స్థానికులు పోలీసులకు అటవీ శాఖ అధికారులకు సమాచారం తెలిసినప్పటికీ ఏ మాత్రం చర్యలు వచ్చే పట్టకుండా సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించి అక్కడ ఉన్న రక్తపు మరకలు ఆనవాళ్లు స్పష్టంగా ఉన్నప్పటికీ ఏ మాత్రం ఆనవాళ్లు లేవని ఉన్నతాధికారులకు సమాచారం తెలుపుతూనే విచారణ పేరుతో జరిగిన ఘటనను కప్పిపుచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు స్థానికులు, గ్రామస్తులు..

**అటవీ శాఖ సిబ్బంది ఏమంటున్నారంటే..?**

గ్రామస్తుల ద్వారా సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలికి చేరుకుని విచారించడం జరిగిందని అయితే ఆనవాళ్లు ఏవి దొరకలేదని అయితే విచారిస్తున్నామని తాపీగా సమాధానం చెప్పారు. అటవీ శాఖ ఉద్యోగులు, తమకు వారు వండుకు తినే సందర్భంలో ఫోటోలు గానీసమాచారం తెలిసి ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకునే వారమని అటవీ శాఖ ఉద్యోగులు సమాధానంచెప్పడం అటు స్థానికులకు ప్రజలకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తోంది. చర్యలు తీసుకొని పక్షంలో ఎంతవరకైనా తాము వెళ్లి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టండి

అగళి, ఆగస్టు 29 ప్రభాతవార్త

అంగన్‌వాడీలో చదివే చిన్నారులతోపాటు ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలోచదివే విద్యార్థులకు మధ్యాహ్నభోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. నాణ్యమైన భోజనం తీసుకోవడం వల్ల విద్యార్థులు శారీరకంగా బాగా ఉంటూ మంచి చదువులు చదువుకుంటున్నారు. అదే ఆదర్శ పాఠశాలలో అయితే 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు అక్కడ పాఠాలు బోదిస్తారు. కానీ మధ్యాహ్న భోజనం మాత్రం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మాత్రం మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. అలా కాకుండా ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియెట్ చదివే విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనాన్ని అందించాలని విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పాఠశాలలో వాటర్ బెల్‌ను మోగించండి

అగళి, ఆగస్టు 29 ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థులకు తప్పనిసరిగా రోజుకు మూడు సార్లు వాటర్‌బెల్‌ను కొట్టిస్తే విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. పాఠశాలకు పోయే విద్యార్థులు వాటర్ బాటిల్‌లో, భోజనానికి నీరు తీసుకెళ్తున్నారు. తీసుకెళ్లిన నీటిలో సగం బాటిల్‌కూడా తాగని వారు ఎక్కువగా ఉన్నారు. వాటర్ బెల్‌నుకొడితే దానికోసం ఐదునిమిషాల ప్రకారం కేటాయిస్తే ఆ సమయంలో ప్రత్యేకంగా నీరు తాగుతారు. నీళ్లను తాగితే విద్యార్థులు ఆరగ్యోంగా ఉంటారు. నీరు తక్కువ తాగడం మూలంగా అన్ని రకాలుగా ఇబ్బందులు పడతారు. కేవలం వేసవి కాలంలోనే కాకుండా అన్ని సమయాల్లోనూ విద్యార్థులకు వాటర్‌బెల్‌ను పాఠశాలల్లోకొట్టిస్తే సంపూర్ణంగా నీరుతాగి ఆరోగ్యకరంగాఉంటారు. కావున ఆదిశగా తప్పనిసరిగా పాఠశాలలో వాటర్ బెల్‌ను కొట్టించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో 1వ వార్డులో గురువారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగిం ది. పంచాయతీ కార్యద ర్శి ఎ.గౌస్‌సాహెబ్ పను లను దర్గరుండి పర్యవే క్షించారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలవద్ద మురుగునీటి కాలువను దగ్గరుండి శుభ్రం చేయించి దోమల వ్యాప్తి జరుగకుండా హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా కార్యదరి ్శ సీజినల్ వ్యాధులు ప్రబలకుం డా తీసుకోవాల్సిన చర్యలపై ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన నింబగల్లు టీడీపీ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్‌తో నింబగల్లు టీడీపీ నాయకులు

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను గురువారం మండల పరిధిలోని నింబగల్లు గ్రామ మాజీ సర్పంచ్ బి.ఎం.శివకుమార్, సీనియర్ నాయకులు కొంకాసిద్దప్ప కలిసారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన వారు గ్రామంలోనెలకొన్న వివిధ సమస్యల ను ఆయన దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## నూతన కాలనీలకు మంత్రి పయ్యావుల కేశవ్ పేరు పెట్టండి

**-మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శికు టీడీపీ వినతి**

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని కొలిమి లేఅవుట్, రాయంపల్లి లేఅవుట్‌లకు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణి జ్య పన్నులు, శాసనసభ వ్యవ హారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేరు పెట్టి పయ్యావుల కేశవ్ కాలనీ-1,2గా తీర్మాణాలను సవరించి స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని ఉరవకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. గురువారం ఈ మేరకు పార్టీ నాయకులు మేజర్ గ్రామ పంచాయతీలో కార్యదరి ్శ ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో చాలా సంవత్సరాలుగా సొంత ఇల్లులేని నిరుపేద ప్రజల కోసం మంత్రి పయ్యావుల కేశవ్ తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో చొరవచూపి ప్రభుత్వంచేత భూసేకరణ చేయించి ఉరవకొండ నియోజవర్గ వ్యాప్తంగా ఎన్నడూలేని విధంగా గృహనిర్మాణశాఖ ద్వారా 16వేల పక్కా గృహాలు మంజూరు చేయించారన్నారు. ఉరవకొండ పట్టణంలో కూడా దాదాపుగా 3,200 మందికి ఇంటిస్థలం పట్టాలు మంజూరు చేయించి 2018-19 సంవత్సరంలో పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఇందులో ప్రస్తుతం పేదప్రజలు ఇళ్లను నిర్మించుకున్నారని తెలిపారు. 2019 జనవరి 3న సదరు పట్టాలు పొందిన ప్రజల విజ్ఞప్తి మేరకు పయ్యావుల కేశవ్ కాలనీ పేరును ప్రతిపాదించి నాటి ప్రత్యేకాధికారి ఎ.లోకన్నచే తీర్మాణం ఆమోదించడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వం ప్రజల విజ్ఞప్తిని విస్మరించి ఏకపక్షంగా కొలిమి లేఅవుట్, రాయంపల్లి లేఅవుట్‌లకు పయ్యావుల కేశవ్ పేర్లు పెట్టలేదన్నారు. ప్రజల విజ్ఞప్తిని మంత్రి పయ్యావుల కేశవ్ కృషిని గుర్తిస్తూ గత తీర్మాణంను కొద్దిగా సవరించి ఆ రెండు కాలనీలకు పయ్యావుల కేశవ్ కాలనీలుగా నామకరణంచేసి స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, వార్డు సభ్యులు యం.రామాంజినేయులు, పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసుదేవుడు, నాయకులు వేల్పుల శ్రీనివాసులు, ప్యారం కేశవానంద, యేళ్ల తిమ్మప్ప, సి.నాగేశ్వరరావు, మహబూబ్‌బాషా, శ్రీనివాసులు, ప్రభాకర్, నరసింహులు, ఈడిగ వేణుగౌడ్, శంకర సుదర్శన్, రమేష్, బళ్లారి జమీల్, ప్రసాద్, రఘు, జగన్నాథ్, ప్యారం భరత్, వడ్డే లాలుస్వామి, రఫీక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహన చోదకుడి మృతి

**-మరొకరికి తీవ్ర గాయాలు, జాతీయ రహదారిలో కోనాపురంవద్ద ఘటన**



మృతి చెందిన వీరేష్. ఇఇన్‌సెట్‌లో వీరేష్ (ఫైల్‌ఫోటో)



తీవ్రంగా గాయపడిన గోవిందరాజులు

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండల పరిధి లోని కోనాపురం గ్రామంవద్ద అనంత పురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో గురు వారం మధ్యాన్నం ద్విచక్రవాహనం అదుపుతప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరేష్ (26) అనే యువకుడు మృతి చెందగా గోవిందరాజులు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...కర్నాటక రాష్ట్ర బళ్లారిలోని రాయల్ కాలనీకు చెందిన స్నేహితులు వీరేష్, గోవిందరాజులు అనంతపురంలో జరుగుతున్న స్నేహితుడి వివాహానికి ద్విచ క్రవాహనంలో అనంతపురంకు బయలుదేరారు. వారు కోనాపురం గ్రామంవద్దకు చేరుకోగానే అతివేగంకారణంగా ద్విచక్రవాహ నం ఒక్కసారిగా అదుపుతప్పిబోల్తాపడింది. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ప్రైవేటు అంబులెన్స్‌లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో వీరేష్ మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన గోవిందరాజులుకు ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వీరేష్ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడని అతను అవివాహితుడని తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**-క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడుతాయన్న వైస్ ప్రిన్సిపాల్**



ధ్యాన్‌చంద్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న వైస్ ప్రిన్సిపాల్, పీడీ, క్రీడాకారులు

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప ముఖ్య అతిథిగా హాజరై హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.ఎన్.మస్తానప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందన్నారు. క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో కృషి చేస్తాయన్నారు. ఈ సందర్భంగా 2023-24 విద్యాసంవత్సరంలో వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు బి.ప్రశాంత్, హిందీ అధ్యాపకులు కె.క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ఆది చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



ప్రత్యేకాలంకరణలో ఆది చెన్నకేశవస్వామి మూలవిరాట్

వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో వెలసిన ఆదిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం శ్రావణ బహుళ ఏకాదశి గురువారం వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఉదయం ధ్వజారోహణం, స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం, సాయంత్రం నవగ్రహ పూజాహోమం, రాత్రి 8 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత ఆదిచెన్నకేశవస్వామివార్ల కళ్యాణోత్సవం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నేడు (శుక్రవారం) ఉదయం స్వామివారికి అభిషేకం, పల్లకీసేవ, మడుగుతేరు, సాయంత్రం 5 గంటలకు ఉట్ల ఉత్సవం, రథోత్సవం జరుగనుంది. 31న శనివారం పల్లకీసేవ, వసంతోత్సవం, రాత్రి 8 గంటలకు భూదేవి, లక్ష్మమ్మ దోపులు అనంతరం పల్లకీసేవ కొనసాగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండువగా బీబీ జైనబ్బీ అమ్మవారి 'ఉరుసు' ఉత్సవం

**-కొనసాగిన ఖవ్వాలి పోటీలు, నేడు జియారత్ మహోత్సవం**

ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త



దర్గాలో అమ్మవారి జీవసమాధికు పూజలు నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని హాజరత్ బీబీ జైనబ్బీ రహంతుల్లా అలైహా వారి ఉరుసు మహోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది.



అమ్మవారిని దర్శించుకోవడానికి ఎగబడుతున్న భక్తులు

బుధవారం నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత పామిడి బాషు సాబ్ అంగడి నుండి షంషేరు శుభ్రపరిచి రాయదుర్గం బుడెన్‌సాబ్ ఇంటి నుండి తాషా వాయిద్యాలతో ఊరేగింపుగా దర్గా చేరుకుంది. ఉరుసు సందర్భంగా అమ్మవారి దర్గా ఉదయం నుండి రాత్రి వరకు మతాలకు అతీతంగా హిందూ, ముస్లీం భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి సమాధిని దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కొర్కెల గాజులు సమర్పించారు. దర్గా ఆవరణంలో పెద్దఎత్తున గాజులు, ఆటబొమ్మలు, గృహోపకరణాల దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జియారత్ కార్యక్రమం జరుగనుండగా మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి అనవాయితీ ప్రకారం చాదర్‌ను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారి సమాధిపై కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. రాత్రి 1 గంటకు దర్గాలో అమ్మవారి జియారత్ ఫాతెహా జరిపి భక్తులకు ప్రసాదం పంపిణీ చేయనున్నారు. ఉరుసు కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనగా ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్, రూరల్ సీఐలు సురేష్‌బాబు, ప్రవీణ్‌కుమార్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

అమరాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త



నాటక ప్రదర్శన చేస్తున్న దృశ్యం

మండలంలోని హలుకూరు గ్రామ సమీపంలో వున్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను పాఠశాల ఎస్ఒ శోభారాణి ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటిన గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుభాషను ప్రతి ఒక్కరూ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగు వారందరు ప్రేమించాలని తెలుగు యొక్క తియ్యదనాన్ని ఆస్వాదించాలని ఆమె పేర్కొన్నారు. బాలికలకు తెలుగు ప్రాధాన్యతతో కూడిన నృత్య ప్రదర్శనతో పాటు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవులతో మొదటి ప్రాధాన్యత సాధించిన తెనాలి రామకృష్ణ వేషధారణతో నాటక ప్రదర్శన నిర్వహించి తెలుగు యొక్క గొప్పతనాన్ని వివరించారు. అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చెస్, ఇతర ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండిత్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాసంస్థల్లో తెలుగుభాషా దినోత్సవం

గోరంట్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భక్తవత్సలం

పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల, ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, భక్తవత్సలం అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ తెలుగుభాష ఉనిక కోల్పోయే ప్రమాదంలోవుందని, తెలుగుభాష ఔన్నత్యాన్ని వాడుకభాష గొప్పతనాన్ని తెలుగు వారికి తెలియచేసూఐ తెలుగు వెలుగును దశ దిశలా విస్తరింపచేయడానికి కృషి చేసిన జ్ఞానశీలి గిగుడు రామమూర్తి తెలుగులో అపారమైన జ్ఞాన సముపార్జనను ఆపాదించుకుని ఉపాధ్యాయునిగా తెలుగుభాషకు విశేషసేవలందించిన నిష్ణాతుడని విద్యార్థులకు తెలియచేశారు. తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడి భుజస్కందాలపై వుందని అందరూ తెలుగుభాషకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇతర భాషలను కూడా నేర్చుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు ఆజాద్, రఘునాథరెడ్డి, బాలమోహన్, అధ్యాపకులు కవిత, లక్ష్మీదేవి, శాంత, సుహాసిని, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**- రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు హరీష్..**

ధర్మవరం, ఆగస్టు 29 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి నేత హరీష్



కార్యక్రమానికి హాజరైన బిజెపి కార్యకర్తలు

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ బిజెపి కార్యకర్త భాగస్వామ్యం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కగ్గోలు హరీష్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం పార్టీ కార్యాలయంలో ధర్మవరం పట్టణ, రూరల్ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిజెపి సభ్యత్వ నమోదు ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి చేపట్టడం జరుగుతుందన్నారు. బిజెపి 18 కోట్ల సభ్తయ్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారం చేపట్టిందన్నారు. కేవలం రెండు యంపిలతో ప్రారంభమైన బిజెపి నేడు నరేంద్రమోదీ సారధ్యంలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ధర్మవరం అసెంబ్లీలో మంత్రి సత్యకుమార్‌యాదవ్ సారథ్యంలో రాష్ట్రంలోనే అధిక సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్‌కుమార్ సభ్యత్వ నమదు జిల్లా సహప్రముఖ్‌లో జాతీయ కౌన్సిల్ స భ్యులు అంబటి సతీష్‌కుమార్, సభ్యత్వ నమోదు జిల్లా సహ ప్రముఖ్ సాకే ఓబులేసు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్, చంద్ర, గుండా పుల్లయ్య, డి.చర్లోపల్లినారాయణస్వామి, శంకర చంద్రశేఖర్, భక్తవత్సల, పట్టణంలోని 40 వార్డులు, రూరల్‌లోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ నేతలు

ధర్మవరం రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవంతోపాటు జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలచార్యులు, కోశాధికారి ఉలవల నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శైలజ, ముఖ్య వక్తలుగా పల్లె వేణుగోపాల్ గూడూరు మోహన్‌దాసులు పాల్గొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల చార్యులు, ముఖ్య అతిథి, ముఖ్య వక్తలు మాట్లాడుతూ.. తెలుగు భాషా దినోత్సవంతో పాటు క్రీడా దినోత్సవం సంయుక్తంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, క్రీడలవల్ల భవిష్యత్తులో మంచి గుర్తింపుతోపాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చందా నాగరాజు, ఉట్టి శివ ప్రసాద్, రాధాకృష్ణ, గూడూరు మోహన్‌దాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికల కార్యక్రమాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి - ఎంపిడిఓ

ధర్మవరం రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త




కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రణాళికల కార్యక్రమాలలో అధికారులు తప్పక ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంపిడిఓ అబ్దుల్ నబీ, మండల నోడల్ ఆఫీసర్, పబ్లిక్ హెల్త్ అధికారి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రణాళికలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ.. వికసిత్‌భారత్ 2047లో భాగంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వచ్చే ఐదు సంవత్సరాలకు ప్రణాళికలు రూపొందించాలని అవగాహన కార్యక్రమంలో వారు తెలిపారు. వికసిత్ భారత్ ప్రణాళికలపై తప్పనిసరిగా అవగాహనచేసుకోవాలని, మండలంలోని గ్రామాలలో ఆయాశాఖలకు సంబంధించిన జరిగిన పనులు, జరగబోయే ఐదు సంవత్సరాలకు అభివృద్ధికి సంబంధించిన పనులు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంకఅధికారి గోపాల్ మున్సిపల్‌టౌన్‌ప్రాజెక్టు అధికారి, మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 15 శాతం గ్రోత్ పెరిగే విధంగా మాస్టర్ ప్లాన్‌కు సిద్ధం కావాలి

**-వికసిత్ ఆంధ్ర లక్ష్య సాధనకై అధికారులతో ఎంపిడిఒ సమావేశం**

గోరంట్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం సమావేశ భవనంలో గురువారం స్థానిక ఎంపిడిఒ రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన వికసిత్ ఆంధ్ర 2024-28 లక్ష్యంగా అన్ని శాఖల పర్యవేక్షణలో చేపడుతున్న యాక్షన్ ప్లాన్‌లో అందరూ భాగస్వామ్యం కావాలని ప్రస్తుతం కంటే ప్రభుత్వంనిర్దేశించినసమయానికి 15శాతంవృద్ధిరేటు సాధించాలని ఎంపిడిఒ తెలిపారు. వికసిత్ ఆంధ్ర లక్ష్యంలో భాగంగా గ్రామాల్లో ప్రధానమైన మౌలిక సదుపాయాలు పెంపొందించాలని అందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మౌలిక సదుపాయాలు పెంపొందాలని అందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రేణుకదేవి, ఎఎస్ఒ రాజకుమారి, డాక్టర్ శృతి, వ్యవసాయాధికారి మునికృష్ణ, ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు, పిఆర్ ఎఇ ముజుముల్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ నాగరాణి, మండల విద్యాశాఖాధికారి జాన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

గుత్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త

గుత్తిలోని బాలికల జూనియర్ కళాశాలలో రసాయనశాస్త్రం బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మీనాక్షి తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్ పిజిలో కనీసం 50 శాతం మార్కులు వచ్చి వుండాలన్నారు. సెప్టెంబర్ 2లోగా తమ దరఖాస్తులను కళాశాలలో అందచేయాలన్నారు. వివరాలకు 9491785583కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వాయనాడ్ బాధితులకు బాసటగా నిలిచిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందించిన అర్బన్‌బ్యాంకు చైర్మన్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త



విరాళాలను ప్రోగు చేస్తున్న దృశ్యం

కేరళలోని వాయనాడ్ వరద బాధితులకు బాసటగా నిలిచిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని అర్బన్ బ్యాంకు చైర్మన్ అభినందించారు. గురువారం స్థానిక సుభాష్‌రోడ్డులో వున్న శ్రీకృష్ణదేవరాయ భవనంలో వాయనాడ్ బాధితుల కోసం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల బృందం సేకరించిన విరాళాలను అర్బన్ బ్యాంకు పాలకవర్గం సమక్షంలో లెక్కించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండి సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఎక్కడో జరిగిన ప్రకృతి వైపరీత్యాలకు తమవంతుగా బాసటగా నిలిచి విరాళాలు సేకరించి వచ్చిన నగదును బాధితులకు సహాయంగా అందచేయడానికి కృషి చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక జెర్సీలు ఉచితంగా అందిస్తామని భవిష్యత్తులో వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు సుంకర రమేష్, అర్బన్ బ్యాంకు వైస్‌చైర్మన్ వెంకటాద్రి, డెరెక్టర్లు చంద్రశేఖర్, రొల్ల భాస్కర్, మధుసూదన్‌గౌడ్, పసుపులేటి రమేష్, మార్కెట్ శ్రీధర్, అనిల్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఖాళీ సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త

జిల్లాలోని ఎనిమమిది ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలు-అంబేద్కర్ గురుకులాల్లో ఐదో తరగతి నుండి 8వ తరగతి వరకు సెక్షన్‌కు ఐదు సీట్లు చొప్పున ఒక తరగతికి 90 సీట్లు మించకుండా 183 అదనపు సీట్లకు ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఈఐ సొసైటి సెక్రెటరీ ఆమోదం తెలిపినట్లు ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ అంగడి మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కురుగుంటలో 20, తిమ్మాపురంలో 19, ఉరవకొండలో 16, గుత్తిలో 29, బ్రహ్మసముద్రంలో 19, కణేకల్లు బాలురకు 25, బి.పప్పూరు బాలురకు 39 మొత్తం 183 సీట్లకు ఈనెల 30 నుండి 31వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో 80 అదనపు సీట్లను బిఆర్ఏజిసిఈటి-2024లోని మెరిట్ విద్యార్థులతో భర్తీ చేస్తామన్నారు. 6వ తకగతి నుండి 8వ తరగతి అదనపు సీట్లకు అడ్మిషన్ కావాలనే విద్యార్థులు ఆయా పాఠశాలల్లో ఈనెల 30, 31వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. అప్లికేషన్‌తో పాటు విద్యార్థి ఆధార్, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్‌లు అందజేయాలన్నారు. 6 నుండి 8వ తరగతి అదనపు సీట్లను ఆయా పాఠశాలల్లో సెప్టెంబర్1న ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించి, ఆ పరీక్షలోని మెరిట్ విద్యార్థులతో అదనపు సీట్లు భర్తీ చేస్తామన్నారు. ఏ పాఠశాలకు సంబంధించిన ఖాళీ సీట్ల వివరాలు ఆ పాఠశాల నోటీసు బోర్డు, డిసివో జిల్లా కార్యాలయంలో నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామన్నారు. ఏదేని సందేహాలకు దగ్గర్లోని అంబేద్కర్ గురుకులం లేదా డిసివో కార్యాయలయంలో తెలుసుకోవాలన్నారు. అదనపు సీట్లు పొందిన విద్యార్థులకు ఏ విధమైన బదిలీలు ఉండవనే విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా నిర్మించిన చర్చిని తొలగించాలని తహశీల్దార్‌కు వినతి

అమడగూరు, ఆగష్టు 29 ప్రభాతవార్త



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

మండలంలోని గుండువారి పల్లిలో అక్రమంగా నిర్మించిన చర్చిను తొలగిం చాలని బిజెపి నాయకులు గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయలో తహశీల్దార్ రామనాథ్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గ్రామంలో క్రైస్తవ మతానికి చెందిన వ్యక్తులు గానీ, కుటుంబాలు గానీ లేకపోయినా మాతమార్పిడిలకు పాల్పడలాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా చర్చిని నిర్మిండం జరిగిందన్నారు. చర్చి నిర్మాణానికి ప్రభుత్వ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఎలాంటి అనుమతి లేకుండా చర్చిని నిర్మించారన్నారు. చర్చి ప్రారంభం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం అనుమతి ఇచ్చివుంటే ఏ రకంగా అనుమతి ఇచ్చిందనే విషయంపై సమగ్ర విచారణ జరిపించి నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతి మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకుని చర్చికార్యక లాపాలు నిలుపుదల చేయడంతో పాటు నిర్మించిన చర్చిని తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే హైందవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఇందుకూరు సురేందర్‌రెడ్డి, ఎస్‌సి జోనల్ మోర్చా ఇన్‌చార్జ్ సీనియర్ నాయకులు ఐ.రాము, బిసి నాయకులు శ్రీనివాసులు, రామయ్య, పురుషోత్తం, మస్తాన్‌రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు వేమనారాయణ, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుపై వర్క్‌షాప్

అమడగూరు, ఆగష్టు 29 ప్రభాతవార్త



సమావేశమైన బిజెపి నాయకులు

బిజెపి సభ్యత్వ నమోదుపై గురువారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు వర్క్‌షాప్ నిర్వహించారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సారథ్యంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి బిజెపి సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. బిజెపి సభ్యత్వంపై విస్తృతంగా నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అమడ గూరు మండల ఇన్‌చార్జ్ సుదర్శన్, సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఇందుకూరి సురేంద్రారెడ్డి, ఎస్‌టి మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ హరినాయక్, సీనియర్ నాయకులు రాము, బిసి నాయకులు శ్రీనివాసులు, పురుషోత్తం, మస్తాన్‌రెడ్డి, మండల కిసాన్‌మోర్చా అధ్యక్షులు వేమనారాయణ, తిప్పన్న, వెంకటరమణ, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ఉమ వర్ధంతి సందర్బంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

అమడగూరు. ఆగష్టు 29 ప్రభాతవార్త



సరుకులు అందచేస్తున్న దృశ్యం

మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో గురు వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఓబులదేవ రచెరువు మండలంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు పల్లె ఉమ 6వ వర్ధంతిని పురస్కరించుకుని వృద్ధాశ్రమానికి నిత్యా వసరసరుకులైన బియ్యం, కందిబేడలు, తదితర సరుకులు అందచేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి, వృద్ధులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీ - ఒకరు మృతి

యాడికి, ఆగష్టు 29 ప్రభాతవార్త

మండలంలోని వేములపాడు గ్రామానికి చెందిన రజక నాగరాజు ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం ఢీ కొనడంతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. నంద్యాల జిల్లా కంబగిరిస్వామి ఆలయానికి ఒక శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. మరొకరికి తీవ్ర గాయాలైనట్లు ఇద్దరికి స్వల్ప గాయాలు అయినట్లు వారు తెలిపారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త



తెలుగు భాషను ప్రోత్సహించిన వారి చిత్రపటాలను చూపుతున్న విద్యార్థులు

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్‌బాబు, ఎంపి శ్రీనివాసు లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడతూ.. అందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు అన్నారు. అలాగే తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగష్టు 29న తెలుగు భాషా దినోత్సవం జరుపకుంటారని తెలియజేశారు. అనంతరం పోటీలను నిర్వహించిన గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. తెలుగు భాషను ప్రోత్సహించిన వారిలో కొందరి కవయిత్రిమెల్ల, డా.సి.నారాయణరెడ్డి, శ్రీరంగం శ్రీనివాసరావు, గిడుగు వెంకటరామమూర్తి, గురజాడ అప్పారావు గురించి వివరించారు.

## బాల్య వివాహాలు చేసినా ప్రోత్సహించిన కఠిన చర్యలు



మాట్లాడుతున్న డాక్టర్ శంకర్ నాయక్

శింగనమల, ఆగష్టు 29 ప్రభాతవార్త

వివాహ వయస్సు బాలికలకు 18, బాలురకు 21 సంవత్స రా లు అని వారు మాత్రమే వివా హం చేసుకోవాలని, బాల్య వివా హాలు చేసుకున్నవారు ప్రోత్స హించిన వారు చట్ట ప్రకారం శిక్ష అర్హులు అవుతారని తరిమెల డాక్టర్ శంకర్‌నాయక్ తెలిపారు. గురువారం పెరవలి గ్రామంలో రాష్ట్రీయ కిషోర స్వస్తాయ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెరవలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌమార దశలో ఉన్న బాల, బాలికలకు బాల్య వివాహాలు, వాటి వల్ల జరిగే అనర్థాలను వివరించారు. బాల్య వివాహాలు చేసుకునేవారికి కుటు ంబ, సామాజిక ఆర్థిక ఆరోగ్య ఇబ్బందులను గురించి తెలియజేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోమశేఖర్, హెల్త్ ప్రొవైడజర్ అనూషా, నాగజ్యోతి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ది ట్రెల్లిస్ స్కూల్‌కి టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మక అవార్డు

అనంతపురం న్యూటౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త



అవార్డు అందుకుం టున్న దృశ్యం

భారతదేశంలోని ప్రముఖ మీడియా సమ్మేళనాలలో ఒకటైన టైమ్స్ ఆఫ్ ఇండియా నుంచి ఎక్సలెన్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డును అందుకున్నట్లు ట్రెల్లిస్ స్కూల్ గర్వంగా ప్రకటించింది. ట్రెల్లిస్ పాఠశాల విద్యకు అందించిన విశిష్ట సేవలకు, పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని అంశాలలో రాణించాలనే దాని నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ టాప్ స్కూళ్లలో ఒక టిగా గుర్తింపు పొందడం గర్వంగా ఉందని శ్రీకాంత్ వడ్ల, పాఠశాల జవి తంలోని అన్ని అంశాల్లో రాణించేందుకు కృషి చేస్తూనే ఉంటామని విద్యా ర్థులకు అత్యుత్తమ విద్య, అభ్యసన అనుభవాన్ని అందిస్తామని చెప్పారు.

## టిడిపి కార్యకర్తలు రామానాయక్ మృతి

శింగనమల, ఆగష్టు 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏకుల నాగేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పెద్ద రామానాయక్ గురువారం కల్లూరులోని ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. సాయంత్రం పెద్ద రామానాయక్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చిన విషయం తెలుసుకున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, రామానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. దైర్యంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని దైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గుమ్మేపల్లి గ్రామ క మిటీ అధ్యక్షులు బాలరెడ్డి, లక్ష్మయ్య, మల్లికార్జున, రాముడు, లక్ష్మానాయక్, ఆంజినేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి భవనం ఏర్పాటు చేయండి.. మంత్రి అచ్చెన్నాయుడును కోరిన బిసి జోగి రాజేంద్ర

అనంతపురం అర్బన్, ఆగష్టు 29 ప్రభాతవార్త

ఎన్నో ఏళ్ల బిసిల కల, బిసిల ఆత్మగౌరవ ప్రతీక బిసి భవనం ఏర్పాటు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడును టిడిపి బిసి నాయకులు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర కోరారు. గురువారం అనంతపురం, మడకశిర ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకట ప్రసాద్, ఎంఎస్‌రాజు ఆధ్వర్యంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత టిడిపి ప్రభుత్వ హయాంలో బిసి శాఖ మంత్రిగా మీరున్నప్పుడు బిసి భవనం కోసం వినతిపత్రం అందించామని, నేటికీ ఆ కల అలాగే ఉ ండిపోయిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలోనైనా తిరిగి బిసి భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నానరు. బిసి భవనం ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యేలు, మంత్రికి జోగి రాజేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏజెన్సీషాపులను తనిఖీ చేసిన అధికారులు

అనంతపురం రూరల్, ఆగష్టు29ప్రభాతవార్త:



అగ్రో ఏజెన్సీషాపులను తనిఖీ చేస్తున్న అధికారులు.

అనంతపురం నగరంలో అగ్రో ఏజెన్సీ,ఎరువుల షాపులు అనుమతి లేని వాటీని అమ్మ కాలు చేయరాదని ఏడిఏ ఎం. రవి,ఏఓ శశికళ తెలియజే శారు. గురువారం నగరంలోని త్రివేణీ అగ్రో ఏజెన్సీ,విష్ట అగ్రి గ్రీన్ ప్రైవేట్ లిమిటేడ్,వసుందర క్రాప్ సైన్స్‌షాపులను వారు తనిఖీ చేయడంతో విష్ట అగ్రో గ్రీన్ ప్రైవేట్ లిమిటేడ్ వారు వారి షాపులో గల వాటీకి సరైన ఆధా రులు చూపించక పోవడంతో రూ.15 లక్షల విలువ గల ఎరువులను అమ్మ కాలను నిలిపివేశారు. అదే విధంగా స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాల యంలో ఏఓ శశికళ పంట కోత ప్రయోగాలపై రైతు సేవా కేంద్ర అధికారు లకు,ఏఈఓలకు శిక్షణ తరగతులు నిర్వహించి ఫీల్డ్ లెవల్ అధికారులకు ఫార్వర్డ్ ఫారం1 అండ్ 2 సెలెక్షన్ సమయంలో తీసూవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కళ్యాణీ, ఏఈఓలు మురళికృష్ణ, అలేఖ్య,శిరీష,రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి కెకె కాలనీ పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్,ఆగష్టు29ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని వీధులు ప్రతిరోజు శుభ్రం చేస్తు పంచాయితీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయితీ కార్మికులకు కార్యదర్శి యు.హిదయతుల్లా తెలియజేశారు.గురువారం కెకెకాలనీ పంచాయితీ పిల్లిగుండ్ల కోటర్స్‌లోని డ్రైనేజీ కాలువలను ఆయన దగ్గర ఉండి కార్మికులతో శుభ్రం చేయించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారినపడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పంచాయితీలో ప్రతి రోజు డ్రైనేజీ కాలువలు కార్మికులతో శుభ్రం చేయించి కాలువలపై బ్లీచింగ్ పౌడర్‌ను వేయించి,పరిసరాలను పరిశుభ్రం ఉంచడం జరుగుతుందన్నారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

యాడికి, ఆగష్టు 29 ప్రభాతవార్త



తెలుగుభాషా దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని విజన్, న్యూ వికాస్ ప్రైవేటు పాఠశాలల్లో గురువారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తిపంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు విశ్వనాథ్, రామకృష్ణ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు శ్రీకాకుళం జిల్లాలో జన్మించి ఆ రోజుల్లో పలు సాహిత్యాలను రచించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రాంథికంగా వున్న రచనలను సరళమైన సులభమైన వ్యాఖ్యాలతో అనువదించి సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా పలు రచనలు చేసి తెలుగుభాషకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చారన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఆయా పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, అనిత, అమల, గీత, ధరణి, కృష్ణవేణి, జాహ్నవి, పద్మజ, షకీలా, విజన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

పుట్లూరు, ఆగష్టు 29 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాష దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్స వాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా తెలుగుభాషా ప్రాముఖ్యతను పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగుతల్లి ఇతర వేషదారణలో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా, జాతీయ క్రీడా దినోత్సవం

తాడిపత్రిరూరల్, ఆగష్టు 29 ప్రభాతవార్త



తెలుగుభాషా దినోత్సవం గురించి వివరిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగుభాషా, జాతీయ క్రీడాదినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జక్కా సత్యనారా యణ అధ్యక్షత వహించారు. తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని మందుగా తెలుగుతల్లికి మల్లెపూదండ గీతంతో విద్యార్థులు ప్రారంభించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎం.విజయభాస్కర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు గిడుగు రామమూర్తి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా గిడుగు రామమూర్తి జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తెలుగుభాషను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం క్రీడాదినోత్సవంలో భాగంగా వ్యాయామ అధ్యాపకురాలు ఎఆర్ జయలక్ష్మి మాట్లాడుతూ జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం పురస్కరించుకుని ప్రతి ఏడాది ఆగష్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ రోజు వారి జీవితంలో క్రిడలను భాగం చేయాలనే ఉద్దేశ్యంతో స్పోర్ట్స్ డే రోజున ప్రభుత్వాలు క్రీడలకు సంబంధించిన పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వ హించి ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నా రు.

## 31వతేదీనే ఫించన్లు పంపిణీ చేయాలి

పుట్లూరు, ఆగష్టు 29 ప్రభాతవార్త

సెప్టెంబర్ నెలకు సంబంధించి ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల మొత్తాన్ని ఈ నెల 31వతేదీనే పంపిణీ చేయాలని ఎంపిడిఓ యోగానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 1వతేదీన పంపిణీ చేసే ఫించన్లను ఈ నెల 31వతేదీ శనివారం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సెప్టెంబర్ 1వతేదీన ఆదివారం కావడం ఆ రోజు ఉద్యోగులకు సెలవు రోజు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కావునా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఈ నెల 30వతేదీన బ్యాంకుల నుండి డబ్బులు డ్రా చేసి పెన్షన్ డబ్బులు పంపిణీ చేసే 110 మంది సచివాలయం సిబ్బందికి ఇవ్వడం జరుగుతుందన్నారు. సచివాలయం సిబ్బంది అందరూ ఈ నెల 30వతేదీ రాత్రి పెన్షన్ పంపిణీకి సంబంధించి తమకు కేటాయించిన గ్రామాల్లో నిద్రించి 31వతేదీన ఉదయం 6 గంటలలోపే పెన్షన్ పంపిణీ ప్రారంభించి మధ్యాహ్నం 12 గంటలలోపు 99 శాతం పూర్తి చేయాలన్నారు. పెన్షన్ లబ్దిదారులు అందరూ తమ పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి ఈ నెల 31వతేదీన తెల్లవారుజాము నుండి అందుబాటులో వుండాలని ఆయన తెలియచేశారు.

## బ్లూమూన్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కదిరి, ఆగష్టు 29 ప్రభాతవార్త




ఆర్డిఓను సన్మానిస్తున్న బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్

బ్లూమూన్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కదిరి ఆర్డిఓ వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని మనం జరుపు కుంటున్నామన్నారు. ధ్యాన్‌చంద్ సాధించిన విజయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో మంచి ప్రతిభ చాటాలని ఆయన సూచించారు. అనంతరం బ్లూమూన్ పాఠశాలలో అంతర్జాతీయ, జాతీయ రాష్ట్రస్థాయి క్రీడలలో ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులను ఆర్డిఓ అభినందించారు. ఆర్డిఓ సన్ని వంశీకృష్ణకు దుశ్శాలువా, పూలమాలలతో చైర్మన్ మంచి శివశంకర్ ఘనంగా సత్కరించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

ముదిగుబ్బ, ఆగష్టు 29 ప్రభాతవార్త



ప్రమాదంలో గాయపడిన తాహీర్

మండల కేంద్రమైన ముదిగుబ్బ - సంకేపల్లి జాతీయ రహదారిపై గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాహీర్ అనే వ్యక్తి గాయ పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. కదిరి పట్టణంలోని నల్లగు ట్టవీధిలో వున్న రిపో ర్టర్ బాబాఫకృద్దీన్ చిన్నకుమారుడు తాహీర్ అనం తపురం వైపు నుండి కది రికి మోటర్‌సైకిల్‌లో వెళుతూ టిప్పర్‌ను వైనుక వైపు నుండి ఢీ కొన డంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమా చారంతో సంఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన తాహీర్‌ను బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

గాండ్లపెంట, ఆగష్టు 29 ప్రభాతవార్త



వేడుకలను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాండ్లపెంటలో క్రీడా, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రెడ్డేనాయక్, ప్రధానోపాధ్యాయులు విశ్వనా థ్‌రెడ్డి, రాజగోపాల్, ముంతాజ్ అలీ, గంగాధర్, రాజశేఖర్, ఉమామహే శ్వర్, శ్రీనివాసులు, నాగరత్నమ్మ, రాజారత్నం, చిన్నప్పయ్య అందజేశారు. పదవీ విరమణ పొందిన జ్యోతి రాణి స్టేజ్ స్క్రీన్‌ను అందజేశారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కదిరి, ఆగష్టు 29 ప్రభాతవార్త



విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్

కదిరి రూరల్ మండలంలో ఎరుకుల వాండ్లపల్లి సమీపంలోని హరీష్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్.కిరణ్ మాట్లాడుతూ.. తెలుగు భాషా అభివృద్ధి కోసం గి డుగు రామ్మూర్తి పంతులు విశేషంగా కృషిచేశారన్నారు. ఆయన జన్మది నమే న ఆగష్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామ న్నారు.

**ఘనంగా క్రీడా దినోత్సవం :** హరీష్ పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ మాట్లాడుతూ.. భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్‌కు గౌరవ సూచకంగా అతని పుట్టినరోజు ఆగష్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. హామీతోపాటు ఆర్మీ అధికారిగా దేశానికి చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం పలు అవార్డులతో సత్కరించిందన్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కదిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి - ముఖ్యమంత్రి బాబును కోరిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఆగష్టు 29 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే క ందికుంట

కదిరి నియోజకవర్గ అభివృ ద్ధికి అదనంగా నిధులు కేటాయించి, ఆదర్శ నియోజక వర్గంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కోరారు. గురువారం విజయ వాడలోని సిఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకుఇచ్చిన హామీలను, హంద్రీనీవా ద్వారా నియోజ కవర్గంలోని అన్ని చెరువులకు నీటిని కేటాయింపు, కదిరి మున్సిపాలిటీలో ప్రతిరోజు తాగునీటి సరఫరా, భూ గర్భ డ్రైనేజీ, తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

## రాష్ట్ర సాంఘీకశాఖ మంత్రివర్యులను కలిసిన డివిఎంసి సభ్యులు

తనకల్లు, ఆగష్టు 29, ప్రభాతవార్త:



మంత్రి డోలా బాలవీరాంజి నేయులును కలిసిన డివిఎంసి సభ్యులు

తనకల్లు మండల పరిధిలోని గంధోడువారిపల్లి చెందిన డివిఎంసి సభ్యులు ఆరుద్ర శ్రీనివాసులు, మార్పురు వార్లపల్లికి చెందిన గంగుల య్యలు రాష్ట్ర సాంఘీకశాఖ మంత్రివర్యులు డోల బాలవీరాంజినేయులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిం చాలని మంత్రిని కలిసి వివరించడం జరిగింది. మంత్రి వెంటనే డోల బాలవీరాంజినేయులు వెంటనే సానుకూ లంగా స్పందించి మీరు ఇచ్చిన ఆరు కోర్కెలలో మూడింటిని ఇప్పుడు వెంటనే తీరుస్తాననీ, మిగతా మూడింటిని త్వరలోనే తీరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డివిఎంసి నాయకులు బుల్లా రాజారావు, వట్టెపు మరియదాస్, పైపల్లి గంగాధర్, ఆరుద్ర శ్రీనివాస్, గంగులయ్య, సోదినపల్లి రామాంజినేయులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

తనకల్లు, ఆగష్టు 29, ప్రభాతవార్త:



శ్రీసరస్వతి విద్యా మందిరం నందు తెలుగుభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జన్మదినం సందర్భంగా ప్రతి యోటా తెలుగు బాష దినోత్సవాన్ని ఆగ్టు 29న ఘనంగ నిర్వహించడం జరుగు తుంది. ఇందులో భాగంగా గురు వారం మండల పరిధిలోని కొక్కం టిక్రాస్ నందు శ్రీసరస్వతి విద్యా మందిరంలో కరస్పాండెంట్ పిజి నరేష్ ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తెలుగుమాత వేషధారణలో, మన తెలుగు కవుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ గిడుగు వెంకటరామమూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు భాష దినోత్సవం జరుపు కుంటామన్నారు. తెలుగు భాష వైభవం, తెలుగు భాష గొప్పతనం గురి ంచి మాట్లాడుతూ ఎందరో కవులు, మహానుబావులు తెలుగు భాష ఔన్య త్యం గురించి కృషి చేశారన్నారు. తెలుగు భాషను ఎంతో అభివృద్ధి చేసి తన పరిపాలనలో అష్టదిగ్గజ కవులను ప్రోత్సహించి దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి వ్యక్తి శ్రీకృష్ణదే వరాయ లవారు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ సనత్‌కుమార్, కరస్పాండెంట్ పిజినరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా ఉన్న నల్లచెరువు మండల ప్రాథమిక పాఠశాల

నల్లచెరువు, ఆగష్టు 29, ప్రభాతవార్త:



దిబ్బలుగా పేరుకు పోయి చెత్తాచెదారంతో నిండిపోయిన పాఠశాల పరిసరాలు

మండల పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రంగా చెత్తాచెదారం పేరుకు పోయింది. మధా హ్నం భోజనానికి ఉండే ఆహారపధార్థాల వేస్టేజ్, చెత్త వస్తువులు, పాడైపోయిన కోడిగ్రుడ్లు, దిబ్బలుగా ఎర్పడి ఎక్కువగా దోమలు ప్రభలుతున్నాయి. విద్యార్థులు, పిల్లలు ఈ చెత్త నుండి వచ్చే దుర్వాసన పీల్చడం వల్ల విషజ్వరాలకు బారినపడి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని పిల్లల తల్లిదం డ్రులు, గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం చేపట్టిన పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలనే ధ్యేయంగా స్కూల్ ఉపాధ్యాయులు ఏ మాత్రం పర్యవేక్షించకుండా, సిబ్బంది కూడా పనిచేయడం లేదని చూసి చూడనట్లు గాలికొదిలేశారు. పిల్లలపై ఏ మాత్రం చలనం లేకుండా విధులు నిర్వహిస్తున్నారనీ, ఇకనైనా స్కూల్ పరిసరాలు పరిశుభ్రతను పాటించి పిల్లలకు ఆరోగ్య రక్షణ కల్పించాలని పిల్లల తల్లిదండ్రులు కోరారు.

